పాల్వంచ డీఎస్పీగా సతీష్‌కుమార్

పాల్వంచ, మార్చి 6: పాల్వంచ డీఎస్పీగా సతీష్‌కుమార్ బుధవారం విధుల్లో చేరారు. హైదరాబాద్ సిటీ ఏసీపీగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడి డీఎస్పీ వెంకటేష్‌ను ఉన్నతాధికారులు హైదరాబాద్ డీజీపీకి అటాచ్ చేశారు.

రీసైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

రామవరం, మార్చి 6: స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. నిరుపయోగ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పాత దినపత్రికలను పోటీల నిర్వాహకులకు అందించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్ పాల్గొన్నారు.

మేలు జాతి దూడల ప్రదర్శన

పాల్వంచ రూరల్, మార్చి 6: 'ఐటీసీ బంగారు భవిష్యత్' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాండురంగాపురంలో మేలు జాతి దూడల ప్రదర్శనను లైఫ్ స్వచ్ఛంద సంస్థ బుధవారం ఏర్పాటు చేసింది. పశు పోషణ ద్వారా ఆర్థికాభివృద్ధి, యాజమాన్య పద్ధతులు, కృత్రిమ గర్భధారణ తదితరాంశాలపై రైతులకు సంస్థ బాధ్యుడు సాగర్ అవగాహన కల్పించారు. పశు వైద్యుడు మీరజ్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

పాల్వంచ, మార్చి 6: స్థానిక చింతల్ చెరువు కట్ట కింద ఉన్న ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం శుక్రవారం జరగనుంది. ఈ వేడుక ఆహ్వాన కరపత్రాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించారు. కల్యాణానికి పదివేల మందికి పైగా భక్తులు రావచ్చన్న అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కోటేశ్వరరావు, వెంకన్న, నాగార్జున, గౌతమీకృష్ణ, యాకయ్య, సాదత్ ఆలీ పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 6: మండలంలోని తెలగరామవరం పంచాయతీలో ముత్యాలమ్మ, సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు బుధవారం వైభవంగా జరిగాయి. బొడ్రాయి మొదటి వార్షికోత్సవంలో భక్తులు పూజలు చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **భద్రాచలం బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఇమ్మిరెడ్డి అలివేలు, W/o : ఇమ్మిరెడ్డి రామిరెడ్డి,** వయస్సు : 50 సం||లు, వృత్తి : గృహిణి, (బారోవర్ : ఇమ్మిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, S/o. రామిరెడ్డి, వృత్తి : బిజినెస్), **నివాసం** : నెల్లిపాక శివారు రామచంద్రాపురం గ్రామం, అశ్వాపురం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

<u>షెడ్యూలు ఆస్తి</u> : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోగల ఖమ్మం జిల్లా అశ్వాపురం మండల ప్రజా పరిషత్‌లోని, నెల్లిపాక శివారు రామచంద్రాపురం గ్రామ పంచాయితీకి చెందిన ఖాళీ స్థలం విస్తీర్ణం : 10 కుంటలు లేక 1210 చ||గ||లు అందులో నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్ నెం. 3-11 (28 x 28) = 784 చ||అ|| కట్టుబడి విస్తీర్ణం గల దానికి **డాక్యుమెంట్ నెం. 27/2016** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : మొగిళ్ళ వెంకటరెడ్డి మరియు మిట్టకంటి వీరమల్లా రెడ్డి గార్ల ఇల్లు, **పడమర** : దారి, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : పోలోజు మనోహర ఖాళీ స్థలం.

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Cell: 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-AII

అమ్మకం

★శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సత్తుపల్లి బ్రాంచి వారి ఈ క్రింది వాహనములు అమ్మకమునకు కలవు. TS04ES - 2545- 2017 - XCENT 1.2 EP, TS01EF-7241 - 2016 - 5310 HARVESTER, TS29D2068 - 2018 - 5310 HARVESTER, TS04UC 9791 - 2014 - MAHINDRA 475 DI, AP39 UQ-3988 - 2017 - TATA LPT - 3718 FBT, AP37CT - 4133 - 2015 -5055 HARVESTER, సంప్ర : 9000117781. గమనిక : ప్రకటన తేదీ నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును.
KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'ఎమ్మెల్యే వెంకట్రావును విమర్శిస్తే ఊరుకోం'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరికెళ్ల తిరుపతిరావు

దుమ్ముగూడెం: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భద్రాచలం, మార్చి 6: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దహనం హేయమైన చర్య అని, ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడం కాంగ్రెస్ నాయకులు పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెళ్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఓ ప్రజాప్రతినిధిని కించపరిచేలా దిష్టిబొమ్మను దహనం చేయడం కుసంస్కారమన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కేవలం అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారని, దానిపై కాంగ్రెస్ నాయకుల అభ్యంతరాలు ఏమిటో తెలియడం లేదన్నారు. ఎమ్మెల్యే సీఎంతోపాటు మంత్రులను కలవడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, ఆకోజు సునీల్, పెద్దినేని శ్రీనివాస్, విజయ్, రాజు, వెంకట్, నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నాయకులకు విజ్ఞత లేదు..'

భద్రాచలం, మార్చి 6: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఆదివాసీల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్‌రెడ్డిని కలిస్తే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేయడం విజ్ఞత లేని పని అని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక నేత ఇరపా రాజు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

దిష్టిబొమ్మ దహనం హేయమైన చర్య

దుమ్ముగూడెం, మార్చి 6: కాంగ్రెస్ పార్టీ నాయకులు అసంబద్ధ ఆరోపణలతో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మను దహనం చేశారని, ఆ చర్య హేయమైనదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ మండల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అభివృద్ధి పనుల కోసం ఒక్క మంత్రినైనా కలవలేదన్నారు. కరోనా, గోదావరి వరదల వంటి సంక్షోభ సమయంలోనూ ఆయన బయటకు రాలేదన్నారు. ప్రజలకు ఓదార్పుగా, అండగా లేరన్నారు. కరోనా సమయంలో వైద్యుడిగా తెల్లం వెంకట్రావు ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టారని గుర్తుచేశారు. సమావేశంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, నాయకులు కణితి రాముడు, జానీపాషా, దామెర్ల శ్రీనివాస్, రామారావు, శ్రీధర్, కొమ్ము రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళలు ఆదర్శంగా నిలవాలి : కలెక్టర్

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 6 (నమస్తే తెలంగాణ): మహిళలు సమాజానికి ఆదర్శంగా (రోల్ మోడల్)గా నిలవాలని కలెక్టర్ ప్రియాంక ఆల ఆకాంక్షించారు. ఐడీఓసీలో మంగళవారం రాత్రి ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళాభివృద్ధికి విద్య ప్రధానమని అన్నారు. ఉన్నత చదువులతో అత్యున్నత స్థాయికి ఎదిగి, చక్కటి పేరు తెచ్చుకుంటే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, అందరూ ఆదర్శంగా-స్ఫూర్తిగా తీసుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో విజేత, డీఆర్‌డీవో విద్యాచందన, డీఎస్‌వో రుక్మిణి, డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష ,డీసీపీవో హరికుమారి, సీడీపీవోలు సలోమి, పద్మ, తార, లక్ష్మీప్రియ తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవో కార్యాలయంలో..

కొత్తగూడెం టౌన్, మార్చి 6: కొత్తగూడెంలోని సీడీపీవో కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవం జరిగింది. మహిళల హక్కులు, పోక్సో చట్టం, ఆన్‌లైన్ మోసాలు, బాల కార్మిక వ్యవస్థ రద్దు తదితరాంశాలపై హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బొడ్డపాటి దాసు అవగాహన కల్పించారు. కొత్తగూడెం సీడీపీవో సలోమి పాల్గొన్నారు.

ధరణి స్పెషల్ డ్రైవ్ పరిశీలించిన కలెక్టర్

పాల్వంచ, మార్చి 6: పాల్వంచ తహసీల్ కార్యాలయంలో కొనసాగుతున్న ధరణి స్పెషల్ డ్రైవ్‌ను బుధవారం కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్యను అధికారుల నుంచి తెలుసుకున్నారు. భూమి వివరాలు, సర్వే నంబర్లు, పేర్లు, పాస్ పుస్తకాలలో తప్పులపై ఆరా తీశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, మార్చి 6 : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతువేదికలలో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని కోయగూడెం క్లస్టర్ ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆధునిక వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయశాఖ మార్కెట్, విద్యుత్ శాఖ, సొసైటీ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు వీక్షించారు. డిమాండ్ ఉన్న పంటల సాగును తెలుసుకొని సాగుకు సిద్ధమవ్వాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తాం : ఎమ్మెల్యే జారే

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ములకలపల్లి, మార్చి 6 : రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకే ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం తీసుకువచ్చింన్నారు. అనంతరం గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు, ఏవో కరుణమయి, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు షురూ..

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, మార్చి 6: మండలంలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ప్రశాంతినగర్, లోతువాగు, అనిశెట్టి పల్లి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీరాజ్ ఏఈ శివలాల్, తహసీల్దార్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

చాతకొండ బెటాలియన్ సందర్శన

లక్ష్మీదేవిపల్లి, మార్చి 6: మండలంలోని చాతకొండ గ్రామంలోగల 6వ బెటాలియన్‌ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం సందర్శించారు. ఆయనను అదనపు కమాండెంట్ అంజయ్య సన్మానించారు. అసిస్టెంట్ కమాండెంట్లు సత్యనారాయణ, జవహర్‌లాల్, రషీద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలకు అధికారుల నియామకం

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు గ్యారెంటీల అమలుకు నియోజకవర్గాలు, మండలాలవారీగా ప్రత్యేకాధికారులను నిమిస్తూ కలెక్టర్ ప్రియాంక ఆల బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పినపాకకు డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, ఇల్లెందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడేనికి మధు, అశ్వారావుపేటకు టి.సుమ, భద్రాచలానికి దామోదర్‌రావును నియమించారు. మండలాలవారీగా ఆళ్లపల్లికి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డిపల్లికి అనసూర్య, అశ్వాపురానికి వీరన్న, అశ్వారావుపేటకు వెంకటేశ్వర్లు, భద్రాచలానికి చంద్రశేఖర్, బూర్గంపాడుకు తిరుమలేష్, చండ్రుగొండకు సంజీవరావు, చర్లకు సుధాకర్, చుంచుపల్లికి సులోచనారాణి, దమ్మపేటకు సురేష్, దుమ్ముగూడేనికి హరిలాల్, గుండాలకు సయ్యద్ ఖుర్షీద్, జూలూరుపాడుకు రుక్మిణీదేవి, కరకగూడేనికి జైసింగ్, లక్ష్మీదేవిపల్లికి బాబురావు, మణుగూరుకు ఎంఏ ఆలీం, ములకలపల్లికి బాలు, పాల్వంచకు తిరుపతయ్య, పినపాకకు హెచ్‌వీ రాంప్రసాద్, సుజాతనగర్‌కు త్రినాథ్‌బాబు, టేకులపల్లికి విజేత, ఇల్లెందుకు సూర్యనారాయణ, కొత్తగూడేనికి అర్జున్‌ను నియమించారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

చండ్రుగొండ, మార్చి 6 : మండలంలోని బెండాలపాడు శివారులో కనకాద్రి(కనిగిరి) గుట్టలపై వీరభద్రుని ఆలయంలో ఈ నెల 8న మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతీ ఏడాది చుట్టు ప్రక్కల మండలాల నుంచి గిరిజనులతోపాటూ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు శివపార్వతుల కల్యాణం జరుగనుంది.

ఇల్లెందు, మార్చి 6 : సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 8న శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు దొడ్డ డానియేల్, మడుగు సాంబమూర్తి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జబర్దస్త్ కళాకారులు, ఇతర నటులు హాజరవుతారని తెలిపారు.

మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడాపోటీలు

టేకులపల్లి, మార్చి 6 : మహిళాదినోత్సవం సందర్భంగా సింగరేణి కాలనీలో ఇల్లెందు సింగరేణి ఏరియా కోయగూడెం ఉపరితల గని ఉద్యోగుల కుటుంబాల బుధవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బహుమతులు అందించనున్నట్లు లేడీస్ క్లబ్ సభ్యులు తెలిపారు.

పశువులు తరలిస్తున్న వాహనం సీజ్

అశ్వారావుపేట, మార్చి 6 : అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని బుధవారం పోలీసులు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి నుంచి 10 ఆవులు, 3 దుక్కిటెడ్లను వ్యాపారులు ఎటువంటి అనుమతులు లేకుండా వాహనంలో హైదరాబాద్ తరలిస్తున్నారు. స్థానిక సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో పోలీసులు వాహనాన్ని పరిశీలించగా పశువులను గుర్తించారు. వాహనాన్ని స్టేషన్‌కు తరలించి కిల్లాడి దుర్గారావు, పెద్దిరెడ్ల గంగావరహాలు, గొర్ల శివపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీను తెలిపారు.

పీసా గ్రామసభ నిర్వహణ తీరుపై అభ్యంతరాలు

మణుగూరు టౌన్, మార్చి 6: సింగరేణి మణుగూరు ఏరియాలోని ఓసీ విస్తరణలో భాగంగా భూముల స్వాధీనం కోసం బుధవారం రామానుజవరం పంచాయతీ తిర్లాపురంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. గ్రామసభకు డిప్యూటీ కలెక్టర్ సుమ హాజరయ్యారు. అనంతరం పీసా కమిటీ సభ్యులు తూతూమంత్రంగా సభ నిర్వహిస్తున్నారని కమిటీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సభ నిర్వహణపై తమకు సరైన సమాచారం లేదని, డీపీఆర్ నివేదికలు సమర్పించకుండా సభ నిర్వహణ ఏమిటని ప్రశ్నించారు. ఆదివాసీల భూములను సింగరేణికి ధారాదత్తం చేయాలనే ఆలోచన తప్ప అధికారులకు ఆదివాసీల గోస తీర్చాలనే ఆలోచనే లేదన్నారు. అనంతరం ఆదివాసీ రైతులు గ్రామసభను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తం

ఆటోను ఢీకొట్టిన బస్సు.. ముగ్గురికి తీవ్రగాయాలు

సారపాక, మార్చి 6: ఆటోను ట్రావెల్ బస్సు ఢీకొని ముగ్గురు తీవ్రగాయాలపాలైన ఘటన బుధవారం లక్ష్మీపురంలో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ నుంచి వస్తున్న ప్రయాణికులతో ఆటో వస్తున్నది. ఆటో లక్ష్మీపురం చేరుకోగానే హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న ట్రావెల్ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఘటనలో ప్రయాణిస్తున్న చెన్నూరు సతీశ్‌తోపాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు ఖమ్మం తరలించారు. రోడ్డు ప్రమాదంపై క్షతగాత్రుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

గుండాల/కరకగూడెం/పర్ణశాల, మార్చి 6: మావోయిస్టు పార్టీలో మహిళా మావోయిస్టులు లింగ వివక్షను ఎదుర్కొంటున్నారని, వెట్టిచాకిరీ చేస్తూ ఇబ్బందిపడుతున్నారని బుధవారం ప్రజాస్వామ్య ఆదివాసీ సంఘం పేరిట గుండాల మండల కేంద్రం, సాయనపల్లి, దామరతోగు, దొంగతోగు, సజ్జబోడు, కరకగూడెం మండల కేంద్రంతోపాటు అనంతారం, గొల్లగూడెం, కొత్తూరు, అల్లేరుగూడెంతో పాటు దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో పోస్టర్లు, కరపత్రాలు వెలిశాయి.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

చుంచుపల్లి, ఫిబ్రవరి 6: మండలంలోని బాబూ క్యాంపు ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ బాక్సులను ఫ్రెండ్స్ ఫౌండేషన్ తరపున సింగరేణి వర్క్‌షాప్ జనరల్ మేనేజర్ ఎన్.దామోదర్‌రావు బుధవారం పంపిణీ చేశారు.

'సరైన ధ్రువపత్రాలు అందించండి'

భద్రాచలం, మార్చి 6: ఎస్టీవో పరిధిలోని 237 మంది విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు నిలిచిపోయాయని, పింఛను కోసం వెంటనే పుట్టిన తేదీతోపాటు పాన్‌కార్డు ధ్రువపత్రాలు అందించాలని పెన్షనర్ల సంఘం భద్రాచలం డివిజన్ యూనియన్ బాధ్యుడు వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

బోరు ఏర్పాటుకు భూమిపూజ

అశ్వారావుపేట టౌన్, మార్చి 6: పట్టణంలోని చిన్నంశెట్టి బజార్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం తాగునీటికి బోరును ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

మహిళలంతా సంఘటితం కావాలి

ఇల్లెందు రూరల్, మార్చి 6: మహిళలంతా సంఘటితమై తమ హక్కుల కోసం పోరాడాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జిల్కర పద్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏలూరి భవన్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. బీజేపీ చర్యలను తిప్పికొట్టేందుకు సన్నద్ధం కావాలన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నాయకుడి హత్య

కొత్తగూడెం క్రైం, మార్చి 6: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దారుణానికి పాల్పడ్డారు. ఓ బీజేపీ నాయకుడిని కిరాతకంగా హతమార్చారు. తెలిసిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లాలో బీజేపీ ప్రకోష్ట్ మండల ఉపాధ్యక్షుడు కైలాశ్‌నాగ్ మంగళవారం రాత్రి మావోయిస్టులు సాయుధంగా వచ్చి అపహరించి ఆపై దారుణంగా హతమార్చారు. బుధవారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గత శుక్రవారం ఇదే జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడు, జన్‌పద్ పంచాయతీ సభ్యుడు కట్ల తిరుపతి టోయనార్ గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి మావోయిస్టుల చేతిలో హతమయ్యాడు. వరుస హత్యలు అక్కడి ఆదివాసీలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి.

80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

టేకులపల్లి, మార్చి 6 : మండలంలోని గోలియాతండా పంచాయతీ దాస్‌తండా వైకుంఠదామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 80క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సైదా రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. దాస్‌తండా వైకుంఠదామంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం రాత్రి సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై రవూఫ్ సిబ్బందితో దాడి చేయగా బియ్యం ఉన్నట్లు గుర్తించారు. సుమారు 80క్వింటాళ్లు ఉంటాయని వారు తెలిపారు. బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యువకుడికి జైలు

ఇల్లెందు, మార్చి 6: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో యువకుడికి జరిమానాతోపాటూ జైలు శిక్షను మెజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి విధించారు. బుధవారం స్థానిక పోలీస్టేషన్ సీఐ కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పందెం గ్రామానికి చెందిన గొంది సుభాశ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డాడన్నారు. మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుచగా యువకుడికి వెయ్యి జరిమానా, రెండు రోజులు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

అన్నదానం, శాశ్వత పూజలకు రూ.2 లక్షల విరాళం

భద్రాచలం, మార్చి 6: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన పథకంతోపాటు శాశ్వత పూజలకు హైదరాబాద్‌కు చెందిన రాధాకృష్ణ అనే భక్తుడు బుధవారం ఆలయ అధికారులకు రూ.2 లక్షల విరాళం అందించారు. దాతకు ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

శివాలయంలో మాజీ మంత్రి జలగం పూజలు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 6 : మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జలగం ప్రసాదరావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

సారపాక, మార్చి 6: సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 11న భద్రాద్రి జిల్లాలో పర్యటించనున్న సంగతి విదితమే. సీఎం బూర్గంపహాడ్ మం డలం లక్ష్మీపురంలో నిర్వహించనున్న సభలో ప్రసంగించనున్నారు. ఆ సభ వేదిక ఏర్పాట్లను బుధవారం ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు పరిశీలించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పాల్వంచ డీఎస్పీ సతీశ్‌కుమార్, సీఐ వినయ్‌కుమార్‌కు సూచించారు.

'వద్దిరాజు' ఎన్నిక పట్ల హర్షం

శుభాకాంక్షలు తెలుపుతున్న యూఎస్

అశ్వారావుపేట, మార్చి 6: బీఆర్ఎస్ నుంచి రాజ్యసభ సభ్యునిగా వద్దిరాజు రవిచంద్ర రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మండల మున్నూరు కాపు సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం మండల అద్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా కోశాధికారి యూఎస్ ప్రకాశ్‌రావు బుధవారం 'వద్దిరాజు'ను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గురువారం ఖమ్మంలో జరిగే 'వద్దిరాజు' ఆత్మీయ అభినందన సభకు రాజకీయాలకతీతంగా జిల్లాలోని సంఘం బాధ్యులు, గ్రామ, అనుబంధ కమిటీలు, 'వద్దిరాజు' అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలోని గాయత్రీ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మీయ అభినందన సభ ప్రారంభమవుతుందని తెలిపారు.

ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ

మణుగూరు టౌన్, మార్చి6: సమితిసింగారం కోదండ రామాలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ, మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం జరిగింది. వేడుకలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాటను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

దుర్గామల్లేశ్వరుని కల్యాణ మహోత్సవం

కొత్తగూడెం టౌన్, మార్చి 6: కొత్తగూడెంలోని విజయ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో దుర్గామల్లేశ్వర స్వామి కల్యాణోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇవి ఈ నెల 10వ తేదీ వరకు కొనసాగుతాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తొలగింపు ఉద్యోగుల పునర్నియామకానికి ఇంటర్వ్యూలు

సింగరేణి, మార్చి 6: విధులకు గైర్హాజరైన సింగరేణి ఉద్యోగుల పునఃనియామకానికి హైపర్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెంలోని ప్రధాన కార్యలయం హెచ్‌ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో డైరెక్టర్(పీ అండ్ పీ) జి.వెంకటేశ్వరరెడ్డి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో ఉద్యోగం రావడం వరం లాంటిదన్నారు. అలాంటి వరాన్ని గైర్హాజరు కారణంగా పోగొట్టుకోవడం బాధాకరమన్నారు. 1.1.2019 నుంచి 31.12.2022 వరకు డిస్మిస్ అయిన వారిలో అర్హతగల వారికి యాజమాన్యం మరో అవకాశం ఇస్తున్నదని, వారిని బదిలీ వర్కర్ కేటగిరి-1గా తీసుకుంటున్నదని చెప్పారు. జీఎం(సీపీపీ) టి.సురేష్‌బాబు, ఏజీఎం(ఎఫ్అండ్ఏ) కొమరయ్య, డీజీఎం(పర్సనల్) వరప్రసాద్ పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

పాల్వంచ రూరల్, మార్చి 6: మండలంలోని నాగారం, సంగం, జగన్నాథపురం, బసవతారక కాలనీ పంచాయతీల్లోని నర్సరీలను ఎంపిడీవో విజయభాస్కర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఎంపీవో నారాయణ, ఏపీవో రంగా, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, సాయిరాం, రాంబాబు, దుర్గ, శంకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

అశ్వారావుపేట, మార్చి 6 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం వేలం కేంద్రంలో బుధవారం పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు కొనుగోళ్లను ప్రారంభించారు. నాణ్యమైన పొగాకు ఉత్పత్తి ద్వారా అధిక ధర పొందవచ్చని ఆయన రైతులకు సూచించారు. మొదటి రోజు 99మంది రైతుల బేళ్లను 7 కంపెనీలు కొనుగోలు చేశారు. అత్యధికంగా కేజీ ధర రూ.240 పలికింది. వేలం కేంద్రం 32 పరిధిలో 2,776 మంది వర్జీనియా పొగాకు రైతులు, 3,030 బ్యారన్లు ఉన్నాయని బోర్డు సూపర్‌వైజర్ జె.సురేందర్ కుమార్ తెలిపారు. బోర్డు రీజనల్ మేనేజర్ ఆది శేషయ్య, పుగాకు రైతు సంఘం ప్రతినిధులు వీవీఎస్ ప్రకాశ్‌రావు, సత్రం వెంకట రామరావు, అట్లూరి సతీష్, కరాటం రెడ్డిబాబు, గడ్డమణుగు సత్యనారాయణ, కిశోర్, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వెండి శంఖు, చక్రాలు బహూకరణ

అశ్వారావుపేట, మార్చి 3: స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి భక్తులు వెండి శంఖు, చక్రాలను బహూకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాకు చెందిన గ్రంధిశిరి రామకృష్ణారావు-మాదవీ, నిఖిత గ్యాస్ట్రో వైద్య నిపుణులు డా.తానికొండ ప్రవీణ్ కుమార్-శిరీష, హైదరాబాద్‌కు చెందిన గ్లోబుల్ ఫ్లష్ డోర్ ఫ్యాక్టరీ అధినేత కోకూరి సాయిగణేశ్-స్రవంతి దంపతులు 1.920 కిలోల వెండి శంఖు, చక్రాలను బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ సుమాకర్, అర్చకులు సత్యమూర్తి, అచ్యుత్ కుమార్ శర్మకు అందించారు.

మొబైల్ ఫోన్ రికవరీ

టేకులపల్లి, మార్చి 6: పది నెలల క్రితం పోయిన మొబైల్ ఫోన్‌ను బోడు పోలీసులు రికవరీ చేసి బుధవారం బాధితుడికి అప్పగించారు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బద్దుతండా పంచాయతీ పరిధి తుమ్మలచెలకకు చెందిన చీమల మురళి గతేడాది మే నెలలో ట్రాక్టర్‌పై సెల్ ఫోన్ పెట్టి బోడు వెళ్తున్న క్రమంలో బోడు వచ్చాక ఫోన్ కనిపించలేదు. దీనిపై బోడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బోడు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం సెల్ ఫోన్ రికవరీ చేసి బాధితుడికి ఎస్సై శ్రీకాంత్ అందజేశాడు.